# ఆర్థిక వ్యవస్థలో గిరాకీని ఉత్తేజితం చేయడం కోసం వివేచనా పూర్వక ద్రవ్యపరమైన ప్రతిపాదనలు

- నేపథ్యం
- వినియోగపరంగా వ్యయం
- మూలధన వ్యయం

# నేపథ్యం (1/2)

- కోవిడ్-19 ప్రపంచ మహమ్మారి ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపింది
- ఈ నేపథ్యంలో స్వయం సమృద్ధ భారతం, తదనంతర కొనసాగింపు ద్వారా దేశంలోని పేదలు, బలహీనవర్గాల అవసరాలు తీర్చబడ్డాయి
- సరఫరాపై అడ్డంకులను తొలగించినప్పటికీ, వినియోగపరమైన గిరాకీపై ప్రభావం కొనసాగుతోంది

# నేపథ్యం (2/2)

- గిరాకీని ఉత్తేజితం చేసే దిశగా ఇవాళ ప్రకటించిన ప్రతిపాదనలు ఆర్థికంగా వివేచనా పూర్వక మార్గంలో రూపొందించబడ్డాయి
  - వీటిలో కొన్ని ప్రతిపాదనలు ముందస్తు వ్యయాన్ని ప్రోత్సహించేవి కాగా తదనుగుణ మార్పులు అటుపైన సర్దుబాటు చేయబడతాయి
  - ఇతర ప్రతిపాదనలు నేరుగా స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)తో ముడిపడినవి

## నేపథ్యం ✓

## వినియోగపరంగా వ్యయం

- ఎల్టీసీ నగదు రసీదు పథకం
- పండుగ ప్రత్యేక అడ్వాన్స్ పథకం

## మూలధన వ్యయం

# 1 వినియోగదారు డిమాండ్:
# 1/ఎ. ఎల్టీసీ నగదు రసీదు పథకం (1/3)

- ప్రభుత్వ ఉద్యోగులతోపాటు సంఘటిత రంగంలోని అనేకమంది ఉద్యోగులు ప్రపంచ మహమ్మారి దుష్ప్రభావాల నుంచి తప్పించుకోగలిగారు. వారి జీతాలకు రక్షణ లభించడంతోపాటు పొదుపు మెరుగుపడింది.
- **ఈ నేపథ్యంలో అభాగ్యుల ప్రయోజనాల కోసం డిమాండ్‌ను పునరుద్ధరించే దిశగా ఉద్యోగులకు ప్రోత్సాహకాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది**

<u>సెలవుకాలపు ప్రయాణ రాయితీ (ఎల్టీసీ) నగదు రసీదు పథకం</u>

- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి నాలుగేళ్ల వ్యవధిలో (దేశంలోని ఏ ప్రాంతానికైనా... సొంత పట్టణానికి ఒకసారి వంతున.. లేదా రెండుసార్లు సొంత పట్టణం ప్రాతిపదికన) ఎల్టీసీని ఉపయోగించుకోవచ్చు
- ఈ ప్రయాణానికిగాను వారి జీతపు స్కేలు/అర్హతల ఆధారంగా విమాన, రైలు చార్జీలు వాపసు చేయబడతాయి. దీనికి అదనంగా 10 రోజుల సెలవును నగదు (జీతం+కరవు భత్యం)గా పొందే వీలుంటుంది.
- అయితే, కోవిడ్-19 వ్యాప్తి వల్ల ఉద్యోగులు ప్రస్తుత నాలుగేళ్ల వ్యవధి... 2018-21లో ఎల్టీసీని వాడుకునే వీలు లేకుండాపోయింది.

# ఎల్టీసీ నగదు రసీదు పథకం (2/3)

- 2018-21లో ఒక ఎల్టీసీకి బదులు కిందివిధంగా నగదు చెల్లింపు చేయబడుతుంది.
  - సెలవు నగదుగా మార్పుపై పూర్తి మొత్తం చెల్లింపు- దీంతోపాటు
  - అర్హత వర్గీకరణ ఆధారంగా 3 ఒకే-ధర శ్లాబులలో చార్జీల చెల్లింపు
  - చార్జీల మొత్తం చెల్లింపు **పన్ను రహితం**
- ఈ పథకాన్ని ఎంచుకునే ఉద్యోగి కింది షరతులు పాటించాల్సి ఉంటుంది
  - **చార్జీల విలువకు 3 రెట్లు, నగదుగా మార్చుకున్న సెలవు విలువకు సమాన మొత్తంతో** వస్తువులు/సేవలు కొనుగోలు చేయాలి
  - ఈ షరతును **2021 మార్చి 31లోగా** పాటించాలి
- కింద సూచించిన రీతిలో నగదును ఖర్చు చేయాలి
  - వస్తుసేవల పన్ను చట్టం కింద నమోదైన వ్యాపారి నుంచి **12 శాతం అంతకన్నా ఎక్కువగా** పన్ను వర్తించే వస్తుసేవలను కొనుగోలు చేయాలి
  - ఈ కొనుగోళ్లు **డిజిటల్** పద్ధతిలో చేయాలి
  - **జీఎస్టీ పన్ను రసీదును** తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది.

# ఎల్టీసీ నగదు రసీదు పథకం (3/3)

ఆర్థిక వ్యవస్థలకు ద్రవ్యపరంగా ఉత్తేజం

- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ పథకాన్ని ఎంచుకుంటే ప్రభుత్వంపై సుమారు 5,675 కోట్ల భారం పడుతుంది. ప్రభుత్వరంగ బ్యాంకులు, పరిశ్రమల ఉద్యోగులు కూడా ఈ వెసులుబాటును వినియోగించుకోవచ్చు. తద్వారా మరో 1,900 కోట్లు వ్యయం కాగలదని అంచనా.
- ప్రస్తుతం ఎల్టీసీకి అర్హతగల ఉద్యోగులు- **రాష్ట్ర ప్రభుత్వ/ప్రైవేటు రంగంలోని వారికీ పన్ను రాయితీ అనుమతించబడుతుంది.** అయితే, కేంద్ర ప్రభుత్వ పథకం మార్గదర్శకాలకు అనుగుణంగా ఇది అమలవుతుంది
- కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వరంగ/బ్యాంకింగ్ రంగ ఉద్యోగులద్వారా ఆర్థిక వ్యవస్థలో సృష్టించబడే డిమాండ్ విలువ సుమారుగా 19,000 కోట్లు కాగా- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులద్వారా 9,000 కోట్లుగా ఉండగలదని అంచనా.
- ఇలా మొత్తంమీద సృష్టించబడే అదనపు డిమాండ్ విలువ రూ.28,000 కోట్లు.

# వినియోగదారుల డిమాండ్
# 1/బి స్పెషల్ ఫెస్టివల్ అడ్వాన్స్ స్కీమ్ (1/2)

- 7వ వేతన సంఘం సిఫార్సుల మేరకు పండగ అడ్వాన్సు, ఇలాంటి ఇతర అడ్వాన్సులను రద్దుచేయడం జరిగింది.31-1-2021 వరకు ప్రభుత్వ ఉద్యోగులకు పండగ అడ్వాన్సును పునరుద్ధరించాలని ప్రతిపాదించడం జరిగింది.
- వడ్డీ లేని అడ్వాన్సు రూ 10,000/- గరిష్ఠంగా 10 వాయిదాలలో వసూలు చేసుకునే ఏర్పాటు
- రూ 4,000 కోట్ల రూపాయలు పంపిణీ చేసేఅవకాశం
  - అన్ని రాష్ట్రప్రభుత్వాలు కూడా ఇచ్చినట్టయితే మరో రూ 8,000 కోట్ల రూపాయలు పంపిణీ చేయనున్నారు. రాష్ట్రాలు 50 శాతం చేపడతాయనుకుంటే దాని విలువ రూ 4,000కోట్లు అవుతుంది.
  - ప్రభుత్వ వ్యయంలో ఎలాంటి శాశ్వత పెరుగుదల ఉండదు. ఈ అడ్వాన్సు మొత్తాన్ని తిరిగి రాబట్టుకుంటారు.
- అదనపు కన్స్యూమర్ డిమాండ్ కల్పన రూ 8,000 కోట్లు గా ఉండనుంది.

# స్పెషల్ ఫెస్టివల్ అడ్వాన్స్ స్కీమ్ (2/2)

- ఉద్యోగులు అడ్వాన్సు మొత్తానికి ముందస్తుగా లోడ్ చేసిన రూపే కార్డు పొందుతారు.
- **ఇందుకు సంబంధించిన బ్యాంకు చార్జీలను ప్రభుత్వం భరిస్తుంది.**
- డిజిటల్ చెల్లింపులకు వీలు, ఫలితంగా టాక్స్ రాబడి, నిజాయితీతోకూడిన వ్యాపారానికి ప్రోత్సాహం

నేపథ్యం ✓

వినియోగపరంగా వ్యయం ✓

మూలధన వ్యయం

- కేంద్ర ప్రభుత్వం
- రాష్ట్ర ప్రభుత్వాలు

# 2. మూలధన వ్యయం

- మూలధన వ్యయం
  - మూలధనం వ్యయం అధిక గుణక ప్రభావాన్ని కలిగి ఉంటుంది
  - ఇది ప్రస్తుత జిడిపిని మాత్రమే కాకుండా భవిష్యత్ జిడిపిని కూడా పెంచుతుంది, ఇది రుణాన్ని మరింత సుస్థిరం చేస్తుంది
- రాష్ట్రాలు, కేంద్ర పెట్టుబడి వ్యయానికి కొత్త ప్రేరణ

# మూలధన వ్యయం: రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం (1/2)

- రూ.12,000 కోట్ల మూలధన వ్యయానికి వడ్డీ లేని 50 సంవత్సరాల ప్రత్యేక రుణం
- భాగం-1: ఈశాన్య రాష్ట్రాలకు (రూ.1,600 కోట్లు), ఉత్తరాఖండ్, హిమాచల్ (రూ.900 కోట్లు) కలిపి మొత్తం రూ.2,500 కోట్ల సహాయం
- భాగం-2: ఆర్థిక సంఘం కేటాయింపుల వాటా నిష్పత్తిలో ఇతర రాష్ట్రాలకు రూ.7,500 కోట్లు
  - ప్రారంభంలో 50%
  - మొదటి వాయిదా వినియోగించాక మిగిలిన నిధుల మంజూరు
  - వినియోగించుకోని నిధులను తిరిగి కేటాయింపు
- భాగం-3: ఆత్మ నిర్భర్ ద్రవ్య లోటు ప్యాకేజీలో కనీసం 3 లేదా 4 సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు రూ.2,000 కోట్లు

# మూలధన వ్యయం:
# రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం (2/2)

- కొత్త లేదా ప్రస్తుతం అమలులో ఉన్న పెట్టుబడి ప్రాజెక్టులకు వారి నిధుల అవసరం మరియు/ లేదా కాంట్రాక్టర్లు, సరఫరాదారుల ఆ ప్రోజెక్టుల బిల్లులను పరిష్కరించడానికి వినియోగం

- **31.3.2021 లోగా ఖర్చు చేయాలి**

- రాష్ట్రాలకు ఇచ్చిన అదనపు రుణ పరిమితులకు మించి ఈ ఆర్థిక సహాయం ఉంటుంది

- 50 ఏళ్ల తర్వాతే తిరిగి చెల్లించే సదుపాయం, దీనికి అంతవరకు సర్వీసింగ్ అవసరం లేదు

# 3.కేంద్ర మూల ధన వ్యయం బడ్జెట్ కేటాయింపులు పెంపు

- రోడ్లు, రక్షణ మౌలిక సదుపాయాలు, నీటిసరఫరా, పట్టణాభివృద్ధి, దేశీయంగా ఉత్పత్తి అయిన కేపిటల్ పరికరాలకు సంబంధించి అదనపు బడ్జెట్ రూ 25,000 కోట్ల రూపాయలు కేటాయించడం జరుగుతుంది
- ఇందుకు సంబంధిత మంత్రిత్వశాఖలతో ఆర్థిక మంత్రిత్వశాఖసవరించిన అంచనాలపై చర్చసందర్భంగా కేటాయింపులు చేయడం జరుగుతుంది

# డిమాండ్‌పెరుగుదల వివరాలు 1/2

- రూ36,000 కోట్ల అదనపు కన్స్యూమర్ డిమాండ్(రూ 28,000కోట్లుఎల్.టి.సి ఓచర్ స్కీమ్+ రూ 8000 కోట్లు పండగ అడ్వాన్సు స్కీమ్)
- రూ 37,000కోట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అదనపు కేపిటల్ వ్యయం
- డిమాండ్ పెరుగుదల మొత్తం అంచనా రూ 73,000 కోట్లు. ఈ మొత్తాన్ని 31-03-2021 నాటికి ఖర్చుచేయనున్నారు

# డిమాండ్‌పెరుగుదల వివరాలు 2/2

- ఎల్.టి.సి పన్ను లబ్ది ద్వారా ప్రైవేటు రంగం ఖర్చుచేసే మొత్తం , ప్రభుత్వ ఉద్యోగుల ఆధారిత డిమాండ్ కు దాదాపు సమానంగా రూ 28,000 కోట్ల రూపాయలు ఉండవచ్చని అంచనా.
- మొత్తం అదనపు డిమాండ్ అంచనా1లక్ష కోట్ల రూపాయలు దాటుతుందని అంచనా
- డిమాండ్‌పెంచేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు.
  - భవిష్యత్‌లో ద్రవ్యోల్బణ ప్రభావంతో సామాన్యుడిపై భారం మోపరాదు.
  - ప్రభుత్వ రుణాన్ని నిలకడలేని పంథాలోకి తీసుకువెళ్లరాదు
- ఇవాళ్టి పరిష్కారం భవిష్యత్‌లో సమస్య కారాదు

Thank you